సన్ ఫ్లవర్ న్యూస్

# ఫీజుల నియంత్రన కోసం ప్రత్యే చట్టం

- జెఎన్‌టియుకెలో రూ. 22 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం
- విద్యాశాఖామంత్రి ఆదిమూలపు సురేష్




**కాకినాడ, సన్ న్యూస్ :** ఉన్నత విద్యలో ఫీజుల నియంత్రన కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చామని విద్యాశాఖామంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. బుధవారం జెఎన్‌టియుకెలో రూ. 22 కోట్ల రూపాయలతో జెఎన్‌టియుకెలో పలు అభివృద్ధి చేసిన పనులను ప్రారంభించినట్లు అయన తెలిపారు. నివేదిత హాస్టల్ మొదటి, రెండు అంతస్తులను, నాగావళి పేరుతో రెండవ హాస్టల్‌ను, నటరాజ హాస్టల్‌ను, ఎగ్జామినేషన్ సెంటర్‌ను, ఇన్నోవేషన్ రీసెర్చ్ సెంటర్ లాబ్‌లను మంత్రి ఆదిమూలపు సురేష్ ప్రారంభించారు. ఈయన వెంట పినిపే విశ్వరూప్, ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ దాడిశెట్టి రాజా, ఎంపి వంగ గీతా విశ్వనాధ్, నగర ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇల్లా వెంకటేశ్వరరావు ఉన్నారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 300 పైగా కాలేజీలో జెఎన్‌టియుకె మార్గదర్శినిగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. ప్రముఖ కంపెనీలతో నైపుణ్య శిక్షణ తీసుకున్న విద్యార్థులకు ఉద్యోగాలు ఇచ్చే విధంగా మార్గదర్శకాలు రూపొందించామన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీల్లో మేరకు స్కిల్ డవలప్‌మెంట్, ఇంజనీరింగ్ కాలేజీలు, పాఠశాలలు అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. ప్రతీ పార్లమెంటు పరిధిలో కాలేజీలు నిర్మించి నైపుణ్యతా శిక్షణ ఇచ్చి ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ప్రతీ ప్రభుత్వ కాలేజీలో ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు త్వరలోనే భర్తీ చేస్తామన్నారు. ఫీజు నియంత్రణ కోసం ప్రత్యేక చట్టంలో భాగంగా రెగ్యులేటరీ మానటరింగ్ కమీషన్ ఏర్పాటు చేస్తున్నాట్టు తెలిపారు. ఉన్నత విద్యలో గ్రేడింగ్ విధానంతో ఫీజు నియంత్రణకు ఈ చట్టం పనిచేస్తుందన్నారు. ఈ కమిటీలో హైకోర్టు జడ్జితోపాటు 12 మందితో కూడిన కమిటీ నియమిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెఎన్‌టియుకె వైస్ ఛాన్సలర్ రామలింగ రాజు, ఆర్‌జెడి నరసింహారావు, డిఈఓ అబ్రహం పాల్గొన్నారు.